క్లుప్తంగా

వైఎస్సార్‌ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల ఎంపిక

చీరాల: వైఎస్సార్‌ సీపీ చీరాల నియోజకవర్గంలో అనుబంధ విభాగాల అధ్యక్షుల జాబితాను సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. వీరిలో చీరాల క్లస్టర్‌–1లో ఎస్సీ సెల్‌ అధ్యక్షుడిగా డి.శేషగిరిరావు, బీసీ సెల్‌ అధ్యక్షుడిగా అక్కల శంకరరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఈసర్ల సుజాత, మైనార్టీ సెల్‌ అధ్యక్షుడిగా ఎస్‌కె సలీమ్‌లను ఎంపిక చేసింది. అలానే చీరాల క్లస్టర్‌–2లో ఎస్సీ సెల్‌ అధ్యక్షుడిగా గొర్రెముచ్చు సోని, బీసీ సెల్‌ అధ్యక్షుడిగా గోలి జగదీష్‌, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గోలి స్వాతి, మైనార్టీ సెల్‌ అధ్యక్షుడిగా షేక్‌ అల్లాభక్షు నియమితులయ్యారు. అలానే వేటపాలెం మండలంలో.. ఎస్సీ సెల్‌ అధ్యక్షుడిగా మార్పు బాలయేసు, బీసీ సెల్‌ అధ్యక్షుడిగా పులి హరికృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా బాలబత్తుని నర్మదా ప్రశాంతి, మైనార్టీ సెల్‌ అధ్యక్షుడిగా షేక్‌ ఖాదర్‌లు నియమితులయ్యారు. పదవులు పొందిన వారు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిష్ట మహోత్సవాలకు అంకురార్పణ

బల్లికురవ: మండలంలోని గొర్రెపాడు గ్రామంలో అభయాంజనేయస్వామి బాలాంజనేయస్వామి గణపతి విగ్రహాల వాయు ప్రతిష్టకు సోమవారం అంకురార్పణ చేశారు. ప్రతిష్టాచార్యులు, ఓరుగంటి సీతారామశాస్త్రి, జే శ్రీనివాసమూర్తి బృందంచే గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకరార్పణ, యాగశాల ప్రవేశం, రక్షా బంధనం, మృత్యగ్రహణం, కలశపూజ విగ్రహాల గ్రామోత్సవం చేపట్టారు. మంగళవారం హోమాలు, విగ్రహాలులాధి, ధాన్యధి, క్షీరాధివాసం బుధవారం ఉదయం 8.14 నిమిషాలకు ప్రతిష్ఠ మహోత్సవాలు పూర్ణాహుతి అన్నసంత్పరణ చేపట్టనున్నట్లు ఆలయ కమిటి వివరించారు. ప్రతిష్టామహోత్సవాల్లో భాగంగా సుదూర ప్రాంతాల్లో ఉన్న బంధుమిత్రుల రాకతో ప్రతి ఇంటా పండుగ వాతావరణ నెలకొంది.

నేడు మార్టూరులో సమీక్ష సమావేశం

మార్టూరు: మార్టూరు వైఎస్సార్‌ సీపీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిధిలోని మార్టూరు, ద్రోణాదుల, వలపర్ల, కోనంకి, కోలలపూడి గ్రామాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌ సీపీ పర్చూరు కార్యాలయం ప్రతనిధులు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొనున్న సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్‌లు, జేసీఎస్‌ కన్వీనర్‌లు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు, పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

నేడు ముక్తేశ్వరంలో ఆరోగ్య శిబిరం

బల్లికురవ: ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించేదుకు మంగళవారం ముక్తేశ్వరం గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు గుంటుపల్లి పీహెచ్‌సీ అధికారి షేక్‌ రమీజ్‌ అహమ్మద్‌ సోమవారం తెలిపారు. మొదటిడతలో చూపించుకున్న రోగులు కేస్‌షీట్‌లు రిపోర్టులతో పాటు కొత్త రోగులు శిబిరానికి హాజరై సద్వినియోగరుచుకోవాలని వైద్యాధికారి కోరారు.

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు, దుప్పట్లు అందజేస్తున్న దాతలు

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడు ఆసరా ఆశ్రయ వృద్ధాశ్రమంలో సోమవారం ఒంగోలు జవహర్‌ నవోదయ ప్రిన్సిపాల్‌ కారుమూడి రామిరెడ్డి వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇడుపులపాడులోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కూడా అదే విధంగా అందజేశారు. రంగుల పండుగ హోలీ సందర్భంగా వృద్ధులకు వాటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దాత రామిరెడ్డి భార్యపద్మ, కుమార్తె శాంతి, నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

బేబీ ఫీడింగ్‌ రూం ఏర్పాటు

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండులో బేబీ ఫీడింగ్‌ రూం నిర్మాణం తుది దశకు చేరుకుంది. తండ్రి ఆశయ సాధన కోసం ఇంకొల్లుకు చెందిన ప్రముఖ వ్యాపారి పాలేరు రామకృష్ణ తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రూ. 1 లక్ష అంచనాతో బేబీ ఫీడింగ్‌ రూం నిర్మాణం చేపట్టారు. ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు ఫీడింగ్‌ రూంను సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. గదిలో నలుగురు తల్లులు, పిల్లలు కుర్చొనే విధంగా నిర్మాణం జరుపుతున్నారు. గది నిర్మాణాన్ని ఇంకొల్లు మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు ఏ మోహనకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహస్వామి



విద్యుత్‌ వెలుగుల్లో శింగరకొండ ఆలయం



వస్తువులు కొనుగోలు చేస్తున్న జనం

వైభవంగా శింగరకొండ తిరునాళ్లు



చెరుకులు కొనుగోలు చేస్తున్న భక్తులు

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, కొండపైనున్న లక్ష్మీనరసింహ స్వామివార్ల 69వ వార్షిక తిరునాళ్లు వైభవంగా జరుగుతున్నాయి. తిరునాళ్లకు వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జెయింట్‌ వీల్‌, బొమ్మల అంగళ్లు, రైతులకు సంబంధించిన వస్తువులు, తినుబండారాలు పలు షాపులు ఏర్పాటు చేశారు. చిన్నారులు, యువత, వృద్ధులు సందడి చేశారు.



కొండపైనున్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడానికి వెళ్తున్న భక్తులు



వైద్యశిబిరం ఏర్పాటు చేసిన వైద్యారోగ్య సిబ్బంది



ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ఆర్యవైశ్యులతో అనుబంధం ఇప్పటిది కాదు..



ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న కరణం వెంకటేష్‌

చీరాల: ఆర్యవైశ్యులతో తనకున్న అనుబంధం ఇప్పటిది కాదని.. వారికి అన్ని విధాల అండగా ఉంటానని వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక పేరాలలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని, తనపై అభిమానాన్ని ఉంచినందుకు అభినందనలు తెలిపారు. 2019 నుంచి చీరాల ప్రాంతంలో వ్యాపారస్తులకు అండగా నిలిచామన్నారు. చీరాల ప్రజలు ఆశీర్వదించి తనను ఎన్నికలలో తనకు మద్దతు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి సీఎం అయితే రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు నిర్విరామంగా అందుతాయన్నారు. చీరాలలో వైఎస్సార్‌ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ జంజనం శ్రీనివాసరావు, అధ్యక్షులు టి.రమేష్‌, కార్యదర్శి గుగ్గిలం నారాయణ, కోశాధికారి భరత్‌కుమార్‌, తాటికొండ వేణుగోపాల్‌, గుగ్గిలం శ్రీనివాసరావు, చేబ్రోలు ఆదిశేషు, చుండూరి రంగనాయకులు, లింగమల్లి కోటేశ్వరరావు, తవ్వా సురేష్‌, వేముల వెంకటేష్‌, వేముల ప్రవీణ్‌కుమార్‌, తాటికొండ కోటేశ్వరరావు, తాటికొండ అయ్యప్ప, చేబ్రోలు అవినాష్‌, చిన్ని లీలాధరరావు, చీమకుర్తి బాలకృష్ణ, గోలి గిరికుమార్‌, దామర్ల శివ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చీరాల బార్‌ అసోసియేషన్‌ ఎన్నికలకు నామినేషన్లు



అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారులు

చీరాల రూరల్‌: చీరాల బార్‌ అసోసియేషన్‌ ఎన్నికలకు సంబంధించి సోమవారం అభ్యర్థుల నుంచి నామినేషన్ల పత్రాలను ఎన్నికల అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా చీఫ్‌ ఎన్నికల అధికారి కరేటి రవికుమార్‌రెడ్డి మాట్లాడారు. ఈనెల 30న నిర్వహించనున్న బార్‌ అసోసియేషన్‌ ఎన్నికలకు సంబంధించి పోటీలో నిలిచే అభ్యర్థుల నుంచి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల పత్రాలను స్వీకచించినట్లు చెప్పారు. బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షులుగా న్యాయవాదులు దార్ల జోషి విజయ్‌కుమార్‌, గొరవ రమేష్‌బాబు, బత్తుల అమృత్‌ కుమార్‌లు నామినేషన్లు వేశారు. ఉపాధ్యక్షుడిగా బోయిన శ్రీనివాసులు, జనరల్‌ సెక్రటరీలుగా జాస్తి శ్రీనాథ్‌, కరవది ఉదయ భాస్కరరావు, మేరుగ రవికుమార్‌, జాయింట్‌ సెక్రటరీగా ఆలూరి మణినాగ శయన, లైబ్రరి సెక్రటరీగా సిరిపురపు కామేశ్వరరావు, ట్రెజరర్‌గా నాశన రామ కోటేశ్వరరావు, స్పోర్ట్స్‌ అండ్‌ కల్చరల్‌ సెక్రటరిగా ఎ. రాజాసాల్మన్‌ నామినేషన్లు దాఖలు చేశారు. మహిళా ప్రతినిధిగా ఎవరూ నామినేషన్‌ దాఖలు చేయలేదని ఎన్నికల అధికారి తెలిపారు. అలానే 27వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 30న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా ఆంజనేయస్వామి తిరునాళ్లు



పూజలు చేస్తున్న జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి, సర్పంచ్‌ బ్రహ్మనందరెడ్డి

చినగంజాం: కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌ అభయాంజనేయస్వామి తిరునాళ్ల కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. తిరునాళ్లను పురస్కరించుకొని స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మాజేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆంజనేయ స్వామి మందిరాన్ని సోమవారం ఉదయం జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మనందరెడ్డిలు సందర్శించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్‌ ప్రభను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఎస్పీ చీరాల అసెంబ్లీ అభ్యర్థిగా మార్క్‌



కాటి మార్క్‌, బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థి

చీరాల రూరల్‌: బహుజన్‌ సమాజ్‌ పార్టీ చీరాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా చీరాల మండలం తోటవారిపాలెం గ్రామానికి చెందిన కాటి మార్క్‌ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి తిరుపతిలో జరిగిన సమావేశంలో తన పేరును ప్రకటించారని మార్క్‌ తెలిపారు. ఈయన వీఆర్‌ఎస్‌అండ్‌వైఆర్‌ఎన్‌ డిగ్రీ కాలేజిలో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం పోస్టల్‌ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఏడాది క్రితమే ఉద్యోగ విరమణ పొందారు. పోస్టల్‌లో విధులు నిర్వర్తించే సమయంలో 22 ఏళ్లపాటు ప్రకాశం జిల్లా ట్రేడ్‌ యూనియన్‌ సెక్రటరిగా బాధ్యతలు నిర్వర్తించారు. బహుజనులు రాజ్యాధికారం సాధించడం కోసం అంబేడ్కర్‌ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని చెప్పారు.

వేడుకగా వీరరాఘవస్వామి కల్యాణం



కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

చీరాల అర్బన్‌: పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో వేంచేసియున్న వేదవల్లి, కనకవల్లి సమేత వీరరాఘవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివార్ల శాంతి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవమూర్తులను ఉంచి కల్యాణాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం కల్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు దిట్టకవి వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో ఎస్‌.పార్థసారథి మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ తంతు ర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి జీవీఎల్‌ కుమార్‌, ధర్మకర్తల మండలి చైర్మన్‌, సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ఏర్పాటు చేసిన యువత

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని గొల్లపాలెం గ్రామంలోని యువత స్థానిక బస్‌షెల్టర్‌లో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిలో మూడు నెలల పాటు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు గ్రామ యువకులు తెలిపారు. గ్రామంలోని యువకులు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ పెద్దలు యువతను అభినందించారు. బాటసారులకు మజ్జిగతో పాటు మంచినీరు కూడా పంపిణీ చేయనున్నట్లు యువకులు తెలిపారు.

ప్రతిభ కలిగిన క్రీడాకారుల తయారే క్లబ్‌ లక్ష్యం



క్రీడాకారులను సత్కరిస్తున్న క్లబ్‌ సభ్యులు

చినగంజాం: ప్రతిభ కలిగిన కబడ్డీ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా చినగంజాంలో బాలకోటేశ్వర స్పోర్ట్స్‌ క్లబ్‌ ఏర్పాటు చేశామని క్లబ్‌ ప్రెసిడెంట్‌, అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రుప్రోలు గిరిబాబు అన్నారు. సోమవారం రాత్రి ఇటీవల బీహార్‌లో కప్‌ సాధించిన ఆంధ్ర జట్టులోని క్రీడాకారులు, ఆడుదాం–ఆంధ్రాలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు స్థానిక ఎంఎస్‌ఆర్‌ జూనియర్‌ కాలేజీ ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. బీహారలో నిర్వహించిన 33 వ సబ్‌ జూనియర్‌ నేషనల్‌ కబడ్డీ చాంపియన్‌ షిప్‌ పోటీలో బ్రాంజ్‌ మెడల్‌ సాధించిన జట్టులో ప్రకాశం జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఆట్ల అభిషేక్‌, ఆట్ల అశోక్‌రెడ్డి, బోగిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఆడుదాం ఆంధ్రాలో యంగ్‌ టాలెంటెడ్‌ ప్లేయర్‌గా ఎంపికై ప్రభుత్వం నుంచి రూ 10 లక్షల నగదు అందుకున్న పిట్టు బాలకృష్ణారెడ్డిని స్పోర్ట్స్‌ క్లబ్‌ తరపున అభినందించి, చిరు సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్‌ కార్యదర్శి బోగిరెడ్డి నాగాంజనేయులు, ట్రెజరర్‌ దేశం సుబ్బారెడ్డి, బీ శివారెడ్డి, క్లబ్‌ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బలరాంతో బాలాజీ భేటీ



ఎమ్మెల్యే బలరాంను కలిసిన అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

చినగంజాం: చీరాల శాసన సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తితో పర్చూరు వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సోమవారం భేటీ అయ్యారు. చీరాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా వారిరువురు రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. పర్చూరులో రాజకీయ పరిస్థితులు గురించి వారు మాట్లాడినట్లు సమాచారం. పర్చూరు నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలతో కరణం బలరాంకు పూర్వపరిచయాల దృష్ట్యా వారిరువురి కలయికకు ప్రత్యేకత సంతరించుకొంది. కార్యక్రమంలో పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకట్రావు, కోలలపూడి మాజీ సర్పంచ్‌ కందిమళ్ల వెంకటేశ్వర్లు, సొసైటీ ప్రెసిడెంట్‌ సూరగాని గంగారావు, గాజుల రమేష్‌, వైఎస్సార్‌ సీపీ కాపు నాయకులు దాసరి వెంకట్రావు, గాదె సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సురేష్‌ను కలిసిన పార్టీ శ్రేణులు



ఎంపీ సురేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న జాగర్లమూడి వాసులు

యద్దనపూడి: బాపట్ల పార్లమెంట్‌కు రెండోసారి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందిగం సురేష్‌ను మండలంలోని జాగర్లమూడి గ్రామంలోని ఎస్సీకాలనీకి చెందిన పలువురు సోమవారం తాడేపల్లిలోని ఆయన నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి తమ అభినందనలు తెలియజేశారు. బాపట్ల పార్లమెంట్‌లో ఆయనను తిరిగి గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆయనను కలిసిన వారిలో తమ్మలూరి జాన్‌, పసుపులూరి నాగేశ్వరరావు, తమ్మలూరి కోటయ్య, కే పాలు, టీ భూషణం, ఎర్మియా, జయరావు, రాజేష్‌, ప్రసాద్‌, యలమంద, ఏసోబు, యోహాను, వెంకయ్య, అఖిల్‌ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న హనిమిరెడ్డి



అర్చకుడు నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న చిన హనిమిరెడ్డి

మేదరమెట్ల: మండలంలోని పీ.గుడిపాడు గ్రామంలో సోమవారం సుబ్రహ్మణ్య సహిత పంచముఖ ఆంజనేయస్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల, స్థానిక వైఎస్సార్‌ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోలీ పండుగ



చినగంజాంలో హోలీ పండుగను నిర్వహించుకుంటున్న బాలికలు, మహిళలు



వేటపాలెంలో హోలీ సంబరాల్లో చిన్నారులు

వేటపాలెం: పెద్దలు, చిన్నారులు హోలీ వేడుకలను సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఫాల్గుణ మాసం హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. వసంత కాలంలో వచ్చే పండగ కాబట్టి పూర్వం ఈపండగను వసంతోత్సవం పేరుతో పూర్వకులు జరుపుకొనేవారు. పసుపు, కుంకుమ, బిల్వాలను పొడిగా చేసి ఒంటికి చల్లుకోవడం వల్ల ఒంటిపై ఔషధంగా పనిచేస్తుందని పెద్దలు చెపుతుంటారు. ఇది అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి హోలీ పండుగ ఇంత ప్రాచుర్యం పొందింది.

బల్లికురవ: హోలీ వేడుకలు మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలతో పాటు గ్రానైట్‌ పరిశ్రమలు, క్వారీల్లో పనిచేసేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఒకరికొకరు శుభాకాంక్షలతో గులాములు చల్లుకున్నారు. బల్లికురవ, నక్కబొక్కలపాడు, కొణిదెన, కొండాపాలెం, మల్లాయపాలెం, వేమవరంలో వేడుకలను సంతోషంగా నిర్వహించారు.

చినగంజాం: హోలీ పండుగను నియోజక వర్గ పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పర్చూరు, చినగంజాం మండలంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు హోలీ పండుగను నిర్వహించారు. హోలీ పండుగ యువతలో ఉత్సాహాన్ని నింపింది. పలువురు ఆలయాలలో పూజలు సైతం నిర్వహించారు.

సండే స్కూల్‌ విద్యార్థుల ర్యాలీ

చినగంజాం: మండలంలోని బేతాళ వారిపాలెం సండే స్కూల్‌ విద్యార్థులు మట్టల పండుగ ముగింపు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలు మట్టలు అలంకరించుకొని దేవుడిని స్తుతిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. దావీదు కుమారునికి జయము, ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతించుబడును అంటూ గొప్పగా దేవుని ఆరాధించారు. పిల్లలంతా వాయిద్యాలతో పాటలతో యేసుక్రీస్తును స్తుతించారు.